# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 118 | వరంగల్ | శనివారం, 17 జనవరి 2026 | పేజీలు : 02




# భూభారతి రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ అదాయానికి గండి

- 15 మంది నిందితుల, 9 మంది పరారీ
- వివరాలు వెల్లడించిన సీపీ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** రాష్ట్రంలో సంచలం సృష్టించిన జనగామ, యాదాద్రి జిల్లాల్లో ధరణి, భూభారతీ రిజిస్ట్రేషన్లలో 3.90కోట్ల రూపాయల కుంభకోణంలో ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిన మొత్తం ముఠాలోని 15 మందిని జనగామ పోలీసులు అరెస్టు చేశారు. మరో తొమ్మిది మంది ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నవి 63.19 లక్షల నగదు, బ్యాంక్లో 1లక్ష రూపాయలు, సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్లు, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లు ఉన్నాయి. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ.. ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో అన్లైన్ సర్వీస్ నిర్వహించేవారు. ఇందులో నిందితుల్లో ఒకడైన గణేష్ తనకు తాను అన్లైన్ సెంటర్లతో



పరిచయం చేసుకోని చెల్లించాల్సన మొత్తాన్ని ఎన్.ఆర్.ఐ ఖాతా పే చేస్తానని చెప్పి రైతుల నుండి మొత్తం డబ్బులను మీ సేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించి అట్టి వసూలు చేసిన డబ్బు నుండి అన్లైన్ సర్వీస్ వ్యక్తులకు, మద్యవర్తులకు కమిషన్ చొప్పున డబ్బు అందజేస్తూ ఇ చాలాన్ని ప్రధాన నిందితుడుకి పంపిచేవాడు. ఇలా వచ్చిన చలాన్లను బసవరాజు అట్టి ధరణీ/భూభారతీ వెబ్సైట్లో ఇన్స్పెక్ట్ "ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చాలన్ రుసుము తగ్గించేవాడు. అనంతరం అట్టి ఛలాన్ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో మీ సేవ, ఆన్లైన్ సర్వీసులు, మద్యవర్తుల వద్ద నమోదు కావాల్సిన ధరణీ, భూ భారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తమ వద్దనే వెబ్ సైట్లో నమోదు చేసేవారు. ఇందుగాను ప్రధాన నిందితులు మిగితా వారికి పది శాతం నుండి 30శాతం వరకు కమిషన్ చెల్లించేవారు. జనగామ జిల్లాలో 7కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కేసులు నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ ముఠా పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏ. ఎస్పీ పండరి చేతన్. జనగామ ఇన్స్పెక్టర్ సత్యనారయణ రెడ్డి, రఘునాథ్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఇతర ఎస్.ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



## మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డికి సీఎం నివాళి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ పీవీ మార్గ్ (నెక్లెస్ రోడ్) లోని వారి స్మారక స్థలమైన స్ఫూర్తి స్థల్ వద్ద పుష్పాంజలి ఘటించారు. జైపాల్ రెడ్డి గారికి నివాళులు అర్పించిన వారిలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్సుని రెడ్డి జైపాల్ రెడ్డికి నివాళులర్పించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, ఉన్నారు.





## ఘనంగా ఆలేటి ఎల్లమ్మ జాతర

- బోనమెత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో శ్రీ ఆలేటి ఎల్లమ్మ జాతరలో మాజీ మంత్రి దయాకర్ రావు సందడి చేశారు. బోనమెత్తి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నరు. అక్కడే ఉన్న మహిళలు దయన్న రాకను చూసి సంతోషంతో ఆప్యాయంగా పలకరించారు. కంకణం కట్టి వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పల్లా సుందర్ రాంరెడ్డి, పుష్కరి శ్రీనివాసరావు, పసునూరి నవీన్, బానోతు మహేందర్ నాయక్, నల్ల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బృందం పర్యటన

■ **మొంథా తుఫాన్ నష్టాలపై వరంగల్ జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలన**



**పాలకుర్తి వాణి, వరంగల్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్ జిల్లాలో చోటుచేసుకున్న నష్టాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్ర నష్టం అంచనా నివేదిక రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వ బృందం శుక్రవారం జిల్లాలో పర్యటించింది. ఈ బృందం వరంగల్ జిల్లా తో పాటు వరంగల్ నగర జిడబ్ల్యుఎంసి పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తుఫాన్ వల్ల జరిగిన నష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించింది. నలుగురు ప్రతినిధులు పొన్ను స్వామి, నిశాంత్ మిశ్రా, శశివర్ధన్, రాహుల్ బఖేటిలతో కూడిన కేంద్ర బృందం, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహాత్ బాజ్పాయితో కలిసి వరంగల్ నగరంలోని ఎన్ ఎన్ నగర్, ఎన్టీఆర్ నగర్, మైసయ్య నగర్ కాలనీల్లో పర్యటించింది. ఈ సందర్భంగా నీట మునిగిన ఇళ్లను, గృహాలకు వాటిల్లిన నష్టం, వాహనాలు, ఇంటి సామగ్రికి జరిగిన నష్టం, నీట మునిగిన ట్రాన్స్ఫార్మర్లు, కూలిపోయిన విద్యుత్ స్తంభాల ప్రాంతాలను పరిశీలించింది. తుఫాన్ వల్ల జరిగిన నష్టాలపై అధికారులను, స్థానికులను అడిగి వివరాలు సేకరించింది. అదేవిధంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ, బొగ్గులకుంట తండా, దీక్ష కుంట గ్రామాల్లో పర్యటించిన కేంద్ర బృందం, తుఫాన్ ప్రభావంతో ధ్వంసమైన రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలకు జరిగిన నష్టం, నీట మునిగిన వరి పంటలు, దెబ్బతిన్న పంట పొలాలు, పశువుల నష్టం, దీక్ష కుంటలో కూలిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని పరిశీలించింది. తుఫాన్ కారణంగా ఎదురైన పంట నష్టాలపై స్థానిక రైతులు కేంద్ర బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గౌతమ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలరాజు, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి, జిడబ్ల్యుఎంసి ఎస్ ఈ సత్యనారాయణ, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదు

■ **మాజీ జడ్పీటీసీకి దయాకర్ రావు పరామర్శ**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఇటీవలే పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాస్ రావు ఇంటి కాంపౌండ్ గోడను కూల్చివేశారు. విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరఫున ఈ దుర్మార్గాన్ని తీవ్రంగా ఖండిస్తున్నన్నారు. అర్ధరాత్రి వంద మంది పోలీసులతో వచ్చి జేసీబీలతో గోడ కూల్చడం అధికార అహంకారానికి, రాజకీయ కక్షసాధింపుకు స్పష్టమైన నిదర్శనమన్నారు. సర్పంచి కమ్మగాని విజయ నాగన్న, బబ్బురి శ్రీకాంత్ గౌడ్, రాపాక అశోక్ కుమార్, సోమేశ్వరరావు, కారుపోతుల వేణు, కత్తి సైదులు, రేపాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



**పాలకుర్తి వాణి, జనగామ :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను సజావుగా చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మున్సిపల్ రిజర్వేషన్ ప్రక్రియ పైన శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ తీసుకున్నారు. పారదర్శక విధానంతో స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.




# హెల్మెట్ వాడకంపై అవగాహన

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** పోలీస్ శాఖవారి Arrive Alive కార్యక్రమంలో భాగంగా పెద్దవంగరలో శుక్రవారం పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ విభాగాల ఉద్యోగులు మండల ప్రజలకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి పెద్దవంగర, ఉప్పరగూడెం, అవతపురం, రాజమాంసింగ్ తండా, గంటలకుంట, పోచంపల్లి మీదుగా ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ వాడకం పట్ల ప్రమాదంలో రక్షణగా ఉంటుందన్నారు ఎస్సై ప్రమోద్. మద్యం సేవించి వాహనాలు నడపకూడదనీ , అతివేగం ప్రమాదకరమన్నారు.

# అరైవ్.. అలైవ్ పై అవగాహన




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి ప్రభుత్వ కార్యాలయాల్లోని సిబ్బందికి అవగాహన కల్పించారు. తమ వాహనాలలో క్షేమంగా ఇంటి నుంచి బయలుదేరి అదేవిధంగా క్షేమంగా మళ్ళీ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరిస్తూ త్రిబుల్ రైడింగ్ చేయకుండా, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకుండా క్షేమంగా మళ్ళీ ఇంటికి చేరే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎసిపి నరసయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్, తాసిల్దారు సరస్వతి, ఎంపీడీవో కార్యాలయ సూపరిడెంట్ రవీందర్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది,పాలకుర్తి తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మైనార్టీ పాఠశాల కళాశాల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాలోని ముస్లిం మైనారిటీలందరూ స్కూల్, ఇంటర్మీడియట్ కళాశాలలో మైనారిటీ రెసిడెన్షియల్ అడ్మిషన్ల కోటను సద్వినియోగం పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మైనారిటీ అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్ ను ఆయన శుక్రవారం కలెక్టరేట్లో విడుదల చేశారు. జిల్లాలోని ఒక బాలుర (జనగామ) లో, ఒక బాలికల (స్టేషన్ ఘన్పూర్)లోని పాఠశాల, కళాశాలలో గల సీట్లలో 80 శాతం మైనారిటీలకు, 20 శాతం నాన్ మైనార్టీలకు సీట్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలల్లో ఐదవ తరగతి, కళాశాలలో ప్రథమ సంవత్సరంలో నూతన అడ్మిషన్లతో పాటు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో బ్యాక్లాగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ విక్రమ్ కుమార్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ కే. కుమారస్వామి, కళాశాల ప్రిన్సిపల్ పి.అనిల్ బాబు అధ్యాపకులు తాయినాత్ సగీరా, పెట్లోజు సోమేశ్వరా చారి, రెహానా వార్డెన్ సల్మాన్,ఫసి పాల్గొన్నారు.

# గొల్ల, కురుమలకు డోల్లు, తాళాలు అందజేత



**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగాం జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామ గొల్ల కురుమ సోదరులు ఇటీవల బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ను కలిసి డోల్లు, తాళాలు కావాలని కోరగా ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శ్రీకాంత్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించి మాట ఇస్తే మడమ తిప్పన నాయకుడనివారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి గ్రామ పార్టీ అధ్యక్షుడు బండ రాములు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, సీనియర్ నాయకులు కిషోర్, బోరేం నరేందర్,గోరుపెల్లి సంపత్ ఉపసర్పంచ్ సంపత్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341